క్లుప్తంగా

14 నుంచి కార్తీక మాసోత్సవాలు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని త్రీటౌన్ హర్కారాబావి రోడ్ రంగనాయకుల గుట్టపై ఉన్న శ్రీ కృష్ణసాయి ఆశ్రమంలో ఈ నెల 14వ తేదీ నుంచి ఆశ్రమం 24వ వార్షికోత్సవం, కార్తీక మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమం నిర్మాణ, నిర్వహణ కమిటీ చైర్మన్ లగడపాటి రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలను డిసెంబర్ 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 19న సనాతన ధర్మం, ప్రస్తుతం సైన్స్ అంశాలపై నగర స్థాయి చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

తిరుమలాయపాలెం: మండలంలోని ఎదుళ్లచెరువు గ్రామంలో (డీకేఎస్పీ)ఆదర్శ హోమ్ ఆధ్వర్యాన ఖమ్మం శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు బుధవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 200 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ హోమ్ నిర్వాహకుడు మహంకాళి ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం

ఖమ్మం మామిళ్లగూడెం: ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం కార్పొరేషన్ కన్వీనర్‌గా ఖమ్మంకు చెందిన చల్లా కల్పన నియమితులయ్యారు. బుధవారం ఈ మేరకు ఖమ్మం పార్లమెంట్ ఇన్‌చార్జ్ నల్లమోతు తిరుమలరావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అనంతరం పాలేరు ఇన్‌చార్జ్ పి.శ్రీనివాస్, మధిర ఇన్‌చార్జ్ గంధం పుల్లయ్యలు అభినందించారు.

బీసీ జేఏసీకి మద్దతివ్వండి

ఖమ్మం మామిళ్లగూడెం: సామాజిక చైతన్యం కోరుకునే పార్టీలు, ప్రజాస్వామ్య వాదులు బీసీ జేఏసీకి మద్దతు పలకాలని బీసీ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు, ఖమ్మం ఇండిపెండెంట్ అభ్యర్థి పాల్వంచ రామారావు అన్నారు. బుధవారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలోని పాలేరు, ఖమ్మం, కొత్తగూడెంలలో కనీసం బీసీలకు సీటు కేటాయించకపోవడం దారుణమన్నారు. బీసీలతో పాటు ముస్లింలు రాజకీయాల్లో ఎదగలేకపోవటం స్వయం కృతాపరాధమేనని చెప్పారు. ఈ సమావేశంలో బీసీ నాయకులు చిట్టోజు రమేష్, టీవీరాజు, జి.శ్రీనివాస్, అంజన్‌రాజు, దుర్గా ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌కు తరలిరండి

ఖమ్మంమయూరిసెంటర్: పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల నుంచి సీపీఎం అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రం, యర్రా శ్రీకాంత్‌ల నామినేషన్ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం సభ నిర్వహించే పెవిలియన్ గ్రౌండ్‌ను సీపీఎం నేతలు పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, బండారు యకయ్య, ఎస్.నవీన్‌రెడ్డి, భూక్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కామేపల్లి: బాసిత్‌నగర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరగా.. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మూడ్ మంగీలాల్, రవి, వెంకట్రావ్, మూడ్ చిన్న, ఆదిరాల వెంకటేశ్వర్లు, నునావత్ సూర్య, దొడ్డ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	36	బచ్చలికూర	2
వంకాయ	20		10
బెండకాయ	18	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	30	తోటకూర	2
దొండ	20		10
పొట్లకాయ	36	గోంగూర	2
చిక్కుడు	50		10
గోరుచిక్కుడు	36	మెంతికూర	3
క్యాబేజీ	18		10
క్యాలీఫ్లవర్	28	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		20
చామగడ్డ	36	పుదీన	1
క్యారెట్	36		20
క్యాప్సికం	36	-ఖమ్మం వ్యవసాయం	

ఆదర్శంగా ఆకట్టుకునేలా..!



రాజేశ్వరపురంలో మోడల్‌గా ఎంపిక చేసిన పోలింగ్ కేంద్రం

పోలింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా వసతులు

- యువత, మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక కేంద్రాలు
- నియోజకవర్గానికి ఐదు చొప్పున ఆదర్శ కేంద్రాల ఎంపిక
- ఓటర్ల పిల్లలు సైతం ఆడుకునేలా ఏర్పాట్లు

నేలకొండపల్లి: ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటమే లక్ష్యంగా ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు సంస్కరణలు తీసుకొస్తోంది. ఈక్రమంలో ఓటర్లను ఆకర్షించేందుకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో మహిళల కోసం గతంలోనే ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా.. ఈసారి మరో అడుగు ముందుకేసి యువత, దివ్యాంగులకు ఆదర్శ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించి పాలేరు నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసింది. యువత, మహిళలు, దివ్యాంగులు ఎక్కువ మంది ఓటు హక్కు వినియోగించుకునేలా చేసి, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేలా చర్యలు చేపట్టారు. ఈ మేరకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కేంద్రాల తుది జాబితాను రూపొందించి ఆకర్షణీయమైన కేంద్రాలను ఏర్పాటు చేసింది. తద్వారా ఓటింగ్ శాతం పెరగనుందని నిపుణులు భావిస్తున్నారు.

ఆహ్లాదకరంగా ఏర్పాట్లు..

పోలింగ్ కేంద్రాల్లో సరైన వసతులు లేకపోవడంతో చాలా మంది ఓటు వేసేందుకు ఉత్సాహం చూపడం లేదు. ఓటు వేసేందుకు నిరీక్షించే సమయాన నీడ వసతి లేక ఎండలో నిలబడాల్సి వస్తోంది. ఫలితంగా ప్రతీసారి పోలింగ్ శాతం తగ్గుతోంది. ఈక్రమంలో గతంలో పోలింగ్ శాతం తక్కువ నమోదైన కేంద్రాలపై దృష్టి సారించి ఓటర్ల పిల్లలు ఆడుకునేందుకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పలు రకాల వసతులు కల్పించనున్నారు.

నియోజకవర్గానికి ఐదు చొప్పున..

నియోజకవర్గానికి ఐదు చొప్పున ఆదర్శ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. అన్ని వసతులు కల్పించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతారు. గత ఎన్నికల్లో ఆకర్షణీయంగా.. ఆకట్టుకునే రీతిలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో అటెండర్ స్థాయి నుంచి ఎన్నికల సిబ్బంది, పోలీసులు, యువత, దివ్యాంగులు, ఆదర్శ, మహిళలే కేంద్రాల వద్ద ప్రత్యేక అధికారులు విధులు నిర్వహిస్తారు.

పాలేరులో ప్రత్యేక కేంద్రాలు ఇవే..

- మహిళాకేంద్రాలు
  - సుబ్లేడు(తిరుమలాయపాలెం)
  - గుర్రాలపాడు(ఖమ్మం రూరల్)
  - గోరిలపాడుతండా(కూసుమంచి)
  - దానవాయిగూడెం(ఖమ్మం రూరల్)
  - రాజేశ్వరపురం(నేలకొండపల్లి)
- దివ్యాంగులకు..
  - గోళ్లపాడు(ఖమ్మం రూరల్)
- ఆదర్శ కేంద్రాలు..
  - కొక్కిరేణి(తిరుమలాయపాలెం)
  - తల్లంపాడు(ఖమ్మం రూరల్)
  - కొండాపురం(ఖమ్మం రూరల్)
  - పాలేరు(కూసుమంచి)
- యువత కేంద్రం..
  - నాయుడుపేట(ఖమ్మం రూరల్)

వలస వాదులకు గుణపాఠం చెప్పాలి

ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి, బీఆర్‌ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్



ఎస్‌బీఐటీలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంఅర్బన్/ఖమ్మం సహకారనగర్: గెలుపు కోసం విష ప్రచారాలకు తెరలేపి, ప్రజలను మోసం చేయాలని చూస్తున్న వలస వాదులకు ఖమ్మం ప్రజలు గుణపాఠం చెప్పాలని ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం 8వ డివిజన్ వెలుగుమట్ల కాలనీలోని షారోన్ ప్రార్థన మందిరం, 48వ డివిజన్‌లో కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు, 26వ డివిజన్‌లో మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం ఆధ్వర్యాన జరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో పువ్వాడ మాట్లాడారు. ఖమ్మం నగరాన్ని గత పాలకులు, పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసమే వాడుకోవడమే తప్ప అభివృద్ధి చేయలేదని తెలిపారు. కానీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడినందున ప్రజలంతా తనను మరోమారు గెలిపించాలని కోరారు. అనంతరం శ్రీ గుంటి మల్లేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేశారు. నియోజకవర్గ ఎన్నికల సమనవయకర్త ఆర్జేసీ కృష్ణ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతోపాటు పగడాల నాగరాజు, వాంకుడోతు సురేష్, అమారగాని వెంకన్న, ఖామర్, పోట్ల రామనాథం, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రవీందర్ పాల్గొన్నారు. ఇక ఎస్‌బీఐటీ కళాశాలలో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు బంగారం లాంటి బాటలు వేసే బాధ్యత తనదని చెప్పారు. ఇంజనీరింగ్ విద్యనభ్యసించిన వారి కోసమే ప్రత్యేకంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌సహకారంతో ఐటీ హబ్ స్థాపించామని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బామ్మ.. కారు గుర్తుకే ఓటేయాలి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న డివిజన్ నాయకులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లిలో బీఆర్‌ఎస్ డివిజన్ కమిటీ ఆధ్వర్యాన బుధవారం ఇంటింటికి వెళ్లి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలని విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంచంలో ఉన్న ఓ వయో వృద్ధురాలు వద్దకు వెళ్లి బామ్మ నీ ఓటు కారు గుర్తుకే వేయాలని ప్రచారం సాగించారు.

మరోమారు అవకాశం ఇవ్వండి..

పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి



నేలకొండపల్లి: పైనంపల్లిలో కందాళ ప్రచారం

నేలకొండపల్లి: మరోమారు అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పైనంపల్లి, నాచేపల్లి గ్రామాల్లో బుధవారం రాత్రి ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అభివృద్ధిని కోరుకునే వారు బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని, మరోసారి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

తిరుమలాయపాలెం: మండలంలోని అజ్మీరతండా, సోలీపురం గ్రామాల నుంచి పలు కుటుంబాలు బుధవారం పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు హలావత్ బీక్యానాయక్ మల్సూర్‌తో పాటు అజ్మీరతండాకు చెందిన 10 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాషబోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో 6.. పాలేరులో 6..



ఖమ్మంలో తుమ్మల నాగేశ్వరరావు తరపున నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంరూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి గాను బుధవారం ఖమ్మం నియోజకవర్గంలో ఆరు, పాలేరు నియోజకవర్గంలో ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. ఖమ్మంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తరపున కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావీద్, నాయకులు యర్రం బాలగంగాధర్ తిలక్, ఎలగొండస్వామి, రత్నాకర్‌రావులు మూడో సెట్ నామినేషన్ సమర్పించి బీ ఫామ్ కూడా అందజేశారు. ఇక స్వతంత్ర అభ్యర్థి బాణాల లక్ష్మణాచారి రెండు సెట్లు, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పాల్వంచ రామారావు, స్వతంత్ర అభ్యర్థులుగా గుర్రం సత్యనారాయణ, లిక్కి కృష్ణారావు నామినేషన్లు దాఖలు చేశారు. అదేవిధంగా పాలేరులో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా కందాళ ఉపేందర్‌రెడ్డి ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కుమార్తె దీపిక, మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రవతితో కలిసి ఆర్‌ఓ కార్యాలయంలో ఆర్‌ఓ రాజేశ్వరికి ఒక సెటనామినేషన్ పత్రాలు సమర్పించారు. ఇక ప్రజావాణి పార్టీ నుంచి దూలం వెంకటనారాయణ, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి అల్లిక వెంకటేశ్వరరావు, ఇండిపెండెంట్లుగా కేసాని మారుతిబాబు, అమరగాని మల్సూర్‌గౌడ్, సుంకిరెడ్డి రామిరెడ్డి కూడా నామినేషన్లు సమర్పించారు.

సమస్యాత్మక గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ లాంగ్‌మార్చ్



కొక్కిరేణిలో జవాన్ల లాంగ్‌మార్చ్

తిరుమలాయపాలెం: మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన కొక్కిరేణి, తెట్టెలపాడు, పిండిప్రోలు గ్రామాల్లో బుధవారం సీఆర్‌పీఎఫ్ జవాన్లు లాంగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుమంచి సీఐ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఎస్‌ఐ వరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: కుటుంబ తగాదాలతో ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మండలంలోని చెరువుమాదారానికి చెందిన మహిళ బుధవారం రాత్రి ఇంట్లో పురుగుల మందు తాగింది. కాసేపయ్యాక గమనించిన స్థానికులు ఆమెను ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నేలకొండపల్లి: రోడ్డు ప్రమాదంలో ఫీల్డ్ అసిస్టెంట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కోరట్లగూడెంకు చెందిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ బచ్చలకూరి రాంబాబు బుధవారం రాజేశ్వరపురం నుంచి బైక్‌పై ఇంటికి వస్తుండగా, నేలకొండపల్లి నుంచి ఎదురుగా బైక్‌పై వేగంగా వచ్చిన యువకులు ఢీకొట్టారు. ఈఘటనలో రాంబాబుకు తీవ్రగాయాలు కాగా తరలించారు. కాగా, ప్రమాదానికి గురైన యువకుల ఆచూకీ తెలియరాలేదు.

దాడి ఘటనపై ఫిర్యాదు

రఘునాథపాలెం: మండలంలోని మల్లేపల్లికి చెందిన వీవీపాలెం సహకార సొసైటీ సీఈఓ అయితగాని తిరుపతిరావు తాను విధులకు వెళ్లిన సమయాన తన ఇంటిపై సమీప బంధువులు దాడి చేసి ఇంట్లోని సామన్లు లూటీ చేశారని రఘునాథపాలెం పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు. మంగళవారం తన ఇంటిపై యాదగిరి, మంగమ్మ, కోటి, లాలు దాడి చేసి ఇంట్లోని వస్తువులను లూటీ చేయడంతో పాటు తమను చంపుతానని బెదిరిస్తున్నారని, తమకు ప్రాణభయం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై ఫిర్యాదు

కామేపల్లి: పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మండలంలోని పింజరమడుగుకు గుజ్జర్లపూడి సత్యం ఈనెల 6న ప్రభుత్వ బావి నుంచి మోటార్ పెట్టి మిరప తోటకు నీరు పెడుతుండగా స్థానికులు పంచాయతీ కార్యదర్శి బానోత్ అనురాధకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమె సూచనల మేరకు గుమస్తా పోతుల సర్వయ్య వెళ్లగా, సత్యం ఆయనతో పాటు కార్యదర్శిని దూషించాడు. ఈమేరకు పంచాయతీ కార్యదర్శి అనురాధ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ విషయమై ఎస్సై ప్రవీణ్‌కుమార్‌ను వివరణ అడగగా ఫిర్యాదుదారురాలు రాజీ పడినట్లు తెలిపారు.

బీఆర్‌ఎస్, బీజేపీలది పెవికాల్ బంధం..

మాజీ ఎంపీ, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నేలకొండపల్లి: బైరవునిపల్లిలో అభివాదం చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి: రాష్ట్రంలో కుంగిన డ్యాములపై కట్టిన అధికారులను కేంద్రం ఎందుకు ప్రశ్నించలేదని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. బుధవారం మండలంలోని బైరవునిపల్లి, అజయ్‌తండా, చెరువుమాధారం తదితర గ్రామాల్లో బుధవారం రాత్రి కాంగ్రెస్, సీపీఐ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధిపొందిందని, బీఆర్‌ఎస్, బీజేపీలది పెవికాల్ బంధం లాంటిదని అన్నారు. ఇందిరమ్మ పాలన కావాలా.. దోపిడీ దొంగల పాలన కావాలా? మీరే ఆలోచించుకోవాలని అన్నారు. టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరావు, స్వర్ణకుమారి, చరణ్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

మండలంలోని చెరువుమాధారం ఎంపీటీసీ కనమర్లపూడి పుష్పలతతో పాటు నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ రాజపుత్ర శ్రీనివాస్‌సింగ్, మాజీ వార్డు సభ్యులు మోరం మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, మన్నె రవిలు మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు ఆధ్వర్యాన, ఖమ్మంరూరల్ మండలం ధర్మాతండాకు చెందిన ధరావత్ సురభీ నాయక్, వడిత్య నాగేశ్వరరావు, జర్పుల రాజా పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

బెదిరింపు రాజకీయాలను తరిమికొట్టాలి..

మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



రఘునాథపాలెం: బూడిదంపాడులో మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెం/ఖమ్మంవన్‌టౌన్: బెదిరింపు రాజకీయాలను తరిమికొట్టాలని, కాంగ్రెస్ గెలుపుతోనే ప్రజా విజయం సాధించినట్లు అవుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం రాత్రి రఘునాథపాలెం మండలంలోని బూడిదంపాడు, మంచుకొండ, శివాయిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మట్టిని అమ్ముకునే వాళ్లు, భూకబ్జాలకు పాల్పడే వాళ్లు, అక్రమ కేసులు పెట్టేవాళ్ల సంగతి తెలాలన్నారు. రఘునాథపాలెం మండలం ఏర్పాటు కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని, గోదావరి నీళ్లతో బుగ్గవాగు నుంచి మండలంలోని చెరువులన్నీ నింపుతానని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల పట్ల మనసు లేని వారు వారి స్వార్థం, స్వలాభం కోసం చూసే వాళ్లు తప్ప పనులు పూర్తి చేయలేదని ఆరోపించారు. అదేవిధంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, ఎంహెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహ్మద్ ఆసద్‌ను తుమ్మలతో పాటు ఏఐసీసీ సభ్యుడు అవినాష్‌లు మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఆయన వెంట నగర కాంగ్రెస్ అధ్యక్షుడు జావీద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, నరసింహారావు, వెంకటేశ్వర్లు, హనీఫ్ ఆసిఫ్, పోట్ల మాలతి, నవీన్ చౌదరి, నజీర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

రఘునాథపాలెం మండలంలోని చింతగుర్తి ఎంపీటీసీ మాలోత్ లక్ష్మి, గణేశ్వరం గ్రామ సర్పంచ్ గాజుల నీలిమ, రమేశ్ దంపతులు, వెంకన్న, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు భూక్య వెంకన్న, వార్డు మెంబర్ బాదావత్ కృష్ణ, హుస్సేన్, వెంగళరావు తదితర వంద కుటుంబాలు చింతగుర్తి మాజీ సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావు ఆధ్వర్యాన బుధవారం తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేశారు.

'గడప గడపకూ కాంగ్రెస్'కు అపూర్వ ఆదరణ



కూసుమంచి: ప్రసాదరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నేలపట్ల సర్పంచ్, తదితరులు

ఖమ్మంరూరల్: పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ జిల్లా కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, సీపీఐ నాయకులు బుధవారం రాత్రి జాన్‌బాద్‌తండా, పడమటితండాల్లో నిర్వహించిన గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ, ఘనస్వాగతం లభించింది. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఆలయాల్లో పూజలు కేక్ కటింగ్‌లు చేశారు. అలాగే మండలంలోని గుదిమళ్లలో బానోత్ శంకర్ మృతదేహానికి, గుర్రాలపాడులో కె.మైసయ్య దశదిన కర్మకు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కళ్లెం వెంకటరెడ్డి, కళింగరెడ్డి, ఏనుగు వెంకటరెడి, మాళోత్ భోజ్యా, రవి, రెడ్యా, సురేష్, పద్మ, నాగరాజు, బొల్లం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన నేలపట్ల సర్పంచ్

కూసుమంచి/కామేపల్లి: కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన సర్పంచ్ రెంటాల ధనమ్మతో పాటు మరికొందరు సీపీఎం నుంచి పొంగులేటి ప్రసాదరెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. అలాగే కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ ఎంపీటీసీ రెంటాల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, వార్డు సభ్యుడు వీరభద్రం, నీటిసంఘం చైర్మన్ నూకల బాబు, తుడుం కోటయ్య, ప్రభాకర్ రావు తదితరులు ఉన్నారు. వారి వెంట మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, లక్ష్మణ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ హట్కర్ శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ పుల్‌సింగ్‌నాయక్, హఫీజుద్దీన్, జొన్నలగడ్డ రవి, వెంకటరెడ్డి, రామారావు, సామ్య, బావ్‌సింగ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్‌కు ఇవే చివరి ఎన్నికలు..'

నేలకొండపల్లి: బీఆర్‌ఎస్‌కు రాబోయే ఎన్నికలే చివరి ఎన్నికలని, ఇంటికి పంపడం ఖాయమని కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకుడు కోనేరు కిశోర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్‌పై ప్రజలకు నమ్మకం పోయిందని, పాలేరులో పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పట్టణంలో భారీ మెజార్టీ తీసుకురావడమే ప్రధాన కర్తవ్యమన్నారు. నిరుద్యోగులు, యువత, విద్యార్థులకు తీరని అన్యాయం చేసిన బీఆర్‌ఎస్‌కు ఓట్లు అడిగే హక్కు లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకుడు, ఉప సర్పంచ్ లక్కం ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ గుడిపాటి ముక్కంటి, మైశా శంకర్, వి.రవి, తలశిల రాధాకృష్ణ, గోరెంట్ల చంటి, అనంతు సత్యనారాయణ, రాంబాబు, పొన్నగాని రాంభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మోటార్ సైకిళ్లతో ర్యాలీగా వెళ్తాం..

కామేపల్లి: నేడు ఇల్లెందు బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ నామినేషన్ కార్యక్రమానికి మండలం నుంచి ఇల్లెందుకు వెయ్యి మోటార్ సైకిళ్లతో ర్యాలీగా తరలివెళ్లనున్నట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ధనియాకుల హన్మంతరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొత్తలింగాల బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇల్లెందులో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, ఆంతోటి అచ్చయ్య, వడియాల కృష్ణారెడ్డి, మల్లెంపాటి శ్రీనివాసరావు, సామా మోహన్‌రెడ్డి, కేళోత్ భాస్కర్, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను మోసం చేస్తే ఓటుతో బుద్ధి చెబుతాం..



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

తిరుమలాయపాలెం: మాదిగలను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెబుతామని తెలంగాణ మాదిగ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిన్నెర ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం తిరుమలాయపాలెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో మాదిగలకు స్థానం లేకపోవడం శోచనీయమని, మాదిగలకు తాము ఏం చేస్తామో స్పష్టమైన హామీ ఇచ్చిన తర్వాతే మాదిగ కమ్యూనిటీని ఓట్లు అడగాలని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు వంటి పథకాలు కేవలం ఎన్నికలకు మాత్రమే పరిమితమయ్యాయని, తెలంగాణ అసెంబ్లీ సీట్ల కేటాయింపులో కూడా మాదిగలకు బీఆర్‌ఎస్ తీవ్ర అన్యాయం చేసిందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి త్వరలో తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాదిగ జేఏసీ నాయకులు రవీందర్, తరుణ్, మహేశ్, వినయ్, వేణు, గోపి, ప్రేమ్‌చందర్, రోహిత్, అర్జున్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.